దారంతా చెత్త.. తరలించకుంటే ఎట్టా?



ఖాళీ స్థలం కనిపిస్తే చాలు చెత్తను పడేస్తున్నారు. ఖాళీ ప్లాట్లు, రోడ్లకు ఇరువైపులా భారీగా పారబోస్తుండటంతో ఆయా ప్రాంతాలన్నీ దుర్గంధంగా మారుతున్నాయి. హయత్‌నగర్ డివిజన్‌లో పలు ఖాళీ ప్రదేశాల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది చెత్తను తొలగించడంపై అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. హయత్‌నగర్ నుంచి మునుగనూరు, కుంట్లూర్, సాహెబ్‌నగర్ వెళ్లే దారులకు ఇరువైపులా చెత్త కుప్పలు పేరుకుపోయాయి. పలు కాలనీలలో ఉన్న ఖాళీ ప్రదేశాలు, కుమ్మరికుంట, బాతుల చెరువులో కూడా చెత్తను వేస్తున్నారని అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు, వ్యాపారులు ఇష్టానుసారంగా చెత్తను ఖాళీ ప్రదేశాలలో పడేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెత్తను తరలించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. –హయత్‌నగర్

సుధీర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న కార్పొరేటర్లు సుజాత నాయక్, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి

నాగోలు: హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్‌పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సుజాత నాయక్ ఎల్‌బీనగర్ డీసీపీ ప్రవీణ్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఒక గిరిజన మహిళ వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ తీవ్ర పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయడంలో జాప్యం చేయడంపై డీసీపీని ప్రశ్నించారు. పోలీసులు సుధీర్‌రెడ్డిని అరెస్టు చేయకపోతే నిరాహార దీక్షకు దిగుతానని సుజాత నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, నాయకులు భాస్కర్ యాదవ్, కిషోర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహా యాదవ్, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

నాగోలు: తెలంగాణ రిగ్ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ సమావేశం మంగళవారం ఎల్‌బీనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముస్కు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నర్సిరెడ్డి, కోశాధికారిగా మోహన్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జంగయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సహాయ కార్యదర్శిలుగా బుడిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, జంగయ్య యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీనివాస్ యాదవ్, విజయ శేఖర్‌రెడ్డిను ఎన్నుకున్నారు.

ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న వేణుగోపాలచారి

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్ పీఅండ్‌టీ కాలనీలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో కేంద్ర మాజీమంత్రి ఎస్.వేణుగోపాలచారి మంగళవారం పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన సంకష్టహర చతుర్థి సందర్భంగా విఘ్నేశ్వరుడికి విశేష అభిషేకం, హోమంలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ బానగరి నాగరాజు ఆయనకు ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లె శ్రీనివాస్, వక్కలంక శ్రీనివాస్, ఎస్. రఘునందన్, పవన్‌కుమార్, పవన్‌కుమార్, సుజాత, లక్ష్మి, జయమ్మ, శశికల, శంకర్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలను పరిరక్షించుకోవాలి

ఉప్పల్: పర్యావరణ పరిరక్షణలో మూగజీవాలు కూడా ఎంతో మేలు చేస్తాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్ అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటిపై పక్షులకు ప్లేట్, గిన్నెలో నీరు పోసి పెట్టాలని కోరారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వెటర్నరీ అధికారులు, స్థానికులతో కలిసి నీటి తొట్లను ఏర్పాటు చేసి నీరు పోశారు. బీఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్, స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై ముగిసిన వర్క్‌షాప్



ఉప్పల్: నేషనల్ సోషల్ డిఫెన్స్ సహకారంతో నెహ్రూ యువ కేంద్రం రంగారెడ్డి జిల్లా యువజన, క్రీడామంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు డ్రగ్స్ నిర్మూలన వర్క్‌షాప్ మంగళవారం ముగిసింది. నిమ్స్ ఆస్పత్రి ప్రొఫెసర్లు, జిల్లా యువజన అధికారి ఇసయ్య, ఎస్సై కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొని మాట్లాడారు. జీవితంలో డ్రగ్స్, మద్యం, భారిన పడకుండా ఉండేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడి కార్యకర్తలు, ఎన్‌వైకే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతుబజార్‌కు సెలవు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్ రైతు బజార్‌కు బుధవారం సెలవు ఉంటుందని ఈఓ స్రవంతి తెలిపారు. ప్రతి నెల మూడవ బుధవారం రైతు బజార్‌కు సెలవు ఉంటుందని గురువారం మథావిధిగా క్రయవిక్రయాలు కొనసాగుతాయన్నారు.

బీజేపీ పటిష్టతకు కృషి



నిరంజన్ యాదవ్‌ను సన్మానిస్తున్న సుభాష్‌చందర్జీ

సైదాబాద్: పాతబస్తీలో బీజేపీ పటిష్టతకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ సూచించారు. బీజేపీ భాగ్యనగర్ జిల్లా నూతన అధ్యక్షుడిగా కుర్మగూడకు చెందిని పార్టీ సీనియర్ నాయకుడు నిరంజన్ యాదవ్‌ను పార్టీ రాష్ట్ర కార్యవర్గం ప్రకటించింది. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సైదాబాద్‌లోని సుభాష్‌చందర్జీని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

మలక్‌పేట: పచ్చదనం పరిశుభ్రతలో డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. యూబీడీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శాలివాహననగర్ పార్కులో కొత్త చెత్త డబ్బాల ఏర్పాటు పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. పార్కుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఆహ్లాదాన్ని పంచే పార్కులో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పార్కులో చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డబ్బాలలో వేయాలని సూచించారు. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. డివిజన్‌లో ఉన్న అన్ని పార్కుల కోసం 40కి పైగా చెత్త డబ్బాలు మంజూరు కాగా.. తేజ్‌నగర్ పార్కు, హిల్ వ్యూవ్ పార్కు, సలీంనగర్, 1, 2 పార్కులలో ఏర్పాటు ప్రక్రియ పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో యూబీడీ సూపర్‌వైజర్ కృష్ణకుమార్, దినేష్, పరశురామ్, ఉమేష్, తదితరులు ఉన్నారు.



పార్కులో ఏర్పాటు చేసిన చెత్త డబ్బా

'త్వరలో ఆ కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారు'

మన్సూరాబాద్: ఉదయం బీజేపీ కార్యాలయం, సాయంత్రం మధుయాష్కీ కార్యాలయం, ఇంటికి వెళ్లి మంతనాలు సాగించే కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, వంగ మధుసూదన్‌రెడ్డి ఇరువురు త్వరలో కాంగ్రెస్ తీర్థం తీసుకోనున్నారని బీఆర్ఎస్ ఎల్‌బీనగర్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం మన్సూరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై రౌడీలతో దాడులు చేయించడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. పోలీసుల బందోబస్తుతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపన చేయటం నీకే చెల్లిందని విమర్శించారు. చిన్న చెరువును కబ్జా చేసి భవనాన్ని నిర్మించానని మధుయాష్కి చేసిన ఆరోపణలపై స్పందిస్తూ తన కాంగ్రెస్ ప్రభుత్వంచే విచారణ చేయించి ఎవరు కబ్జాదారులో మధుయాష్కి తేల్చాలని, టూరిస్ట్ పొలిటీషియన్‌గా ఉండిపోవద్దని కోరారు. మధుయాష్కి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని కొంతమంది బీజేపీ కార్పొరేటర్లు పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సతీష్‌కుమార్, రమాచారి, అఖిల్‌యాదవ్, నర్రి లింగం, సాయిగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జక్కిడి రఘువీర్‌రెడ్డి

2017 వేతన సవరణ చేసి ఎరియర్స్ చెల్లించాలి

చైతన్యపురి: విశ్రాంత కార్మికులకు టీబీఈఎల్ డబ్బులు, 2017 వేతన సవరణ ఫిక్షేషన్ చేసి ఎరియర్స్ చెల్లించాలని టీజీఎస్ ఆర్‌టీసీ ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం దిల్‌సుఖ్‌నగర్ సిటి డిపోలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆర్‌టీసీ కార్మికుల పాత్ర ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు అయినా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాన్ని ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ పూర్తి చేయాలని, వేతన సవరణ జాప్యం అవుతున్నందున ఐఆర్ ప్రకటించాలన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గుర్తింపు యూనియన్ ఎన్నికలు జరపాలని, కార్మికులపై పని భారం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, కేటిరెడ్డి, శ్రీనివాసరాజు, ఉస్మాన్, ఎస్ యంరెడ్డి, అబ్బాస్, శ్రీలత, కవిత, సరిత, నారాణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజిరెడ్డి

సార్లూ.. మా కాలనీపై దయ చూపరూ

హయత్‌నగర్: పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో తమ కాలనీని పూర్తిగా విస్మరిస్తున్నారని వర్ధనగర్ కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమ్యూనిటీ హాల్, ప్రహరీ నిర్మాణం, అంతర్గత రహదారుల వంటి మౌలిక వసతుల కల్పనపై ఎన్నికల సమయంలో హామీలిచ్చిన నేతలు, ఎన్నికల అనంతరం అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. హయత్‌నగర్ సర్వే నంబరు 181, 181 పార్ట్‌లో వర్ధనగర్ కాలనీ లేఅవుట్‌లో ఓపెన్ స్పేస్‌గా 200 గజాలు, మరోచోట 900 గజాలు కేటాయించారు. కాలక్రమేణా 200 గజాల ఓపెన్ స్పేస్ పూర్తిగా ఆక్రమణకు గురికాగా, 900 గజాల్లో కొంతభాగం ఆక్రమణకు గురైంది. ఈ నేపథ్యంలో స్థలాలను రక్షించుకోవడమే కాకుండా, శుభకార్యాలు, పండుగలు, ఉత్సవాలు నిర్వహించేందుకు కమ్యూనిటీ హాల్ ఉపయోగకరమని భావించిన కాలనీవాసులు, కమ్యూనిటీ హాల్, దాని ప్రహరీడ, పోచమ్మ తల్లి గుడి నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఆ నిర్మాణాలు చేసి స్థలాలు రక్షించాలని కాలనీవాసులు దశాబ్దాలుగా ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రతినిధులను పలుమార్లు కోరినా స్పందించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులపై ఆధారపడకుండా వర్ధనగర్ కాలనీవాసులు స్థలాల రక్షణ, అభివృద్ధి పనులకు నడుం బిగించారు. కాలనీవాసుల విరాళాలతో రూ. 5 లక్షలు సమకూరగా, ఆ నిధులు కమ్యూనిటీ హాల్, ప్రహరీ నిర్మాణ కట్టుబడికి మాత్రమే సరిపోయాయి. ప్లాస్టరింగ్ తదితర పనులు ఆగిపోగా, వాటి కోసం ప్రభుత్వం సహాయం చేస్తుందనే ఆశతో కాలనీవాసులు ఎదురు చూస్తున్నారు.



నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్, ప్రహరీ , పోచమ్మ తల్లి గుడి పనులు

బీసీల పక్షపాతి రేవంత్‌రెడ్డి

మలక్‌పేట: బీసీల పక్షపాతిగా సీఎం రేవంత్‌రెడ్డి బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సందర్భంగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మలక్‌పేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం అని కొనియాడారు. బీసీ బిల్లు కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శమన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంటులో బీసీబిల్లు పెట్టి ఆమోద ముద్ర వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల శ్రీనివాస్‌గౌడ్, రాహుల్ సింగ్, షాహెద్‌ఖాన్, చక్రపాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్‌సింగ్, మహమ్మద్ షకీల్, సాయిరామ్, నాయకులు మహేష్, సంతోష్, రోహిత్ పాల్గొన్నారు.



రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

దాచపల్లి తన్వీతకు బ్లాక్‌బెల్ట్



బ్లాక్‌బెల్టుతో తన్వీత

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలో నిర్వహించిన కరాటే పోటీల్లో మన్సూరాబాద్‌కు చెందిన దాచపల్లి తన్వీత బ్లాక్ బెల్ట్ సాధించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే బ్లాక్‌బెల్టు సాధించడం గొప్ప విషయమని అన్నారు. బ్లాక్ బెల్టు సాధించిన తన్వీతను పలువురు ప్రశంసాలతో ముంచెత్తారు.

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

చైతన్యపురి: గుర్తు తెలియని ఓ వృద్ధురాలు మృతిచెందిన ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ లక్ష్మినారాయణ వివరాల ప్రకారం.. చైతన్యపురి ఫణిగిరి కాలనీ సాయిబాబా దేవాలయం సమీపంలో ఓ వృద్ధురాలు మృతిచెంది ఉన్న విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలు ఎవరనేది తెలియరాలేదని సుమారు 75 సంవత్సరాల వయసు ఉంటుందని ఏఎస్ఐ తెలిపారు.

ఘనంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

దిల్‌సుఖ్‌నగర్: శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి రథోత్సవ ఊరేగింపులో భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో శ్రీసీతారామచంద్రస్వామి మూలమంత్ర సహిత మన్యుసూక్త హోమం, పూర్ణాహుతి, అన్న ప్రసాదం, శాంతి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

పాత నేరస్తుడి రిమాండ్

చైతన్యపురి: కస్టమర్‌గా వచ్చి జువెలరీ షోరూంలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ పాత నేరస్తుడిని చైతన్యపురి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. డీఐ గురుస్వామి వివరాల ప్రకారం.. చైతన్యపురిలోని జోయలుకాస్ షోరూంలో గతనెల 24న గుర్తు తెలియని వ్యక్తి కస్టమర్‌గా వచ్చి 19 గ్రాముల పెండెంట్ దొంగతనం చేసినట్లు గుర్తించిన నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి మంగళవారం బోడుప్పల్‌కు చెందిన పాపిరెడ్డి ప్రతాపరెడ్డి(43)ని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. సరూర్‌నగర్, పంజాగుట్ట పోలీస్ స్టేషన్ల పరిధిలో గోల్డ్ షోరూంలలో కూడా దొంగతనానికి పాల్పడినట్లు తెలిసింది. నిందితుడి నుంచి 14 గ్రాముల గోల్డ్ బిస్కెట్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డీఐ తెలిపారు.


మహిళలు రాజకీయంగా ఎదగాలి

నాగోలు: మహిళలు రాజకీయంగా ఎదగాలని మాజీ మంత్రి టీజీ వెంకటేష్ గుప్తా అన్నారు. ఇంటర్నేషనల్ వాసవీ మహిళా సమాఖ్య (ఐవీఎమ్ఎస్) వ్యవస్థాపకులు అధ్యక్షులు ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఐవీఎంఎస్ దశాబ్ది ఉత్సవాలు మంగళవారం నాగోలు శుభం కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి టీజీ వెంకటేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. గౌరవ అతిథులుగా ప్రముఖ గురుశంకర్, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద గుప్తా, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక, రాజకీయంగా ఎదగాలన్నారు. వాసవి మహిళలకు ధైర్యం ఎక్కువ అని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ఎంతో శక్తి సామర్థ్యాలు అవసరమన్నారు. రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ.. మహిళలు చట్టసభలలో కూడా రాణించాలని వారికి అవకాశాన్ని ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. ఐవీఎమ్ఎస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇప్పుడు 20 మంది పిల్లలకి సైకిళ్లు పంపిణీ చేశామని, కొందరి పిల్లలకి స్కూల్ ఫీజులు కూడా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస గుప్తా, చికోటి ప్రవీణ్ కుమార్, సినీ నటుడు పృథ్వీ, కార్పొరేటర్ చింతల అరుణ, కల్పన, సరిత, కల్పన, పద్మ, సరిత, వీణ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న టీజీ వెంకటేష్

వ్యక్తి అదృశ్యం



మల్లేశ్వరయ్య

చంచల్‌గూడ: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మాదన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మాదన్నపేటలో నివాసముండే మల్లేశ్వరయ్య(56) గత శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిపోయి ఎంతకీ ఇంటికి రాలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువులతో ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఘాటైన కునుకు

రాష్ట్రంలోనే పేరుగాంచిన మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు ఏడాదికి రూ. 15 కోట్లు ఆదాయం వస్తున్నా రైతులకు సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గం, అధికారులు విఫలమయ్యారు. దాదాపు రూ. 30 లక్షలతో రైతు విశ్రాంత గదులు నిర్మాణం జరిగినప్పటికీ అది అందుబాటులోకి రాలేదు. మంగళవారం మార్కెట్‌కు వచ్చిన ఓ రైతు మిర్చిబస్తాలపై కునుకు తీస్తున్న దృశ్యాన్ని సాక్షి క్లిక్ అనిపించింది. –చాదర్‌ఘాట్



కూలిన చెట్టు.. తప్పిన ముప్పు

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న ఫుట్‌పాత్‌పై ఉన్న మంగళవారం ఉదయం భారీచెట్టు కూలింది. పక్కన ఉన్న పండ్ల బండ్లపై కొమ్మలు పడటంతో స్వల్పంగా ధ్వంసమయ్యాయి. చెట్టు కూలిన సమయానికి అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న డీఆర్ఎఫ్ బృందం ఘటనా స్థలానికి చేరుకుని చెట్ల కొమ్మలు తొలగించారు.